క్లుప్తంగా

చిరుధాన్యాలతో ఆరోగ్యం



గూడూరు: ప్రతి ఒక్కరూ చిరు ధాన్యాలు తినాలని తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఇన్నారెడ్డి అన్నారు. మండలంలోని సీతానగరం శివారు ఆదివారంపేటలో గురువారం లోడీ ఆధ్వర్యంలో ఖరీదాస్ ఇండియా సహకారంతో ఉజ్వల ప్రాజెక్టులో భాగంగా రైతులకు చిరు ధాన్యాల విత్తనాల పంపిణీ చేశారు. లోడీ ప్రతినిధులు సురేష్, పిచ్చిరెడ్డి, మురళి, యశోద పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి



పెద్దవంగర: ఉమ్మడి రాష్ట్రం 2004 ఏడాదికి ముందు వచ్చిన ఉద్యోగ ప్రకటన ద్వారా నియమితులైన ఉద్యోగులందరికీ పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు టీ నర్సింహమూర్తి, కలకోట్ల చిరంజీవి అన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను గురువారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో కలిశారు. తెలంగాణ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసేందుకు చర్యలు చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన సీఎంకు లేఖ రాసి, సమస్యల పరిష్కారానికి చొరవతీసుకుంటానని హామీ ఇచ్చారు. గుంటి వేణుగోపాల్ రెడ్డి, సంతోష్, రఘు, రాజేందర్ రెడ్డి, మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

తొర్రూరు రూరల్: జూలై 2న ఖమ్మంలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు పాలకుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్నివర్గాల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎన్ఆర్ఐ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని నాంచారీమడూరు గ్రామ శివారులోని ఓ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. హమ్యానాయక్, సత్యనారాయణ, నిరంజన్‌రెడ్డి, సోమరాజశేఖర్, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయంపై దృష్టి

డోర్నకల్: మున్సిపల్ పరిధిలో తాగునీటి సరఫరా ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించామని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. పెద్ద చెరువు బోరుబావి నుంచి మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలోని ఓవర్ హెడ్ ట్యాంక్‌కు నీటిని సరఫరా చేసే పైపులైన్ మరమ్మతు పనులను గురువారం పరిశీలించిన అనంతరం చైర్మన్ వీరన్న మాట్లాడారు. కౌన్సిలర్ బోరగళ్ల శరత్ తదితరులు ఉన్నారు.

నియామకం



పులుగుజ్జ మహేశ్

మహబూబాబాద్ రూరల్: ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) మహబూబాబాద్ మండలంలోని అయోధ్య గ్రామ అధ్యక్షుడిగా పులుగుజ్జ మహేశ్ ముదిరాజ్ నియమితులయ్యారని మెపా మండల అధ్యక్షుడు కోల గంగరాజు ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం రాష్ట్ర కమిటీ జారీచేసిన నియామక ఉత్తర్వులను మెపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దుండి శ్రీనివాస్ సమక్షంలో మహేశ్‌కు అందజేసినట్లు పేర్కొన్నారు.

అర్హులకు ఇళ్లు, స్థలాలు ఇవ్వాలి

మరిపెడ రూరల్: అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్లు, స్థలాలు ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొండ ఉప్పలయ్య కోరారు. గురువారం మండలంలోని అబ్బాయిపాలెంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించి, ఉప్పలయ్య మాట్లాడారు. నందిపాటి వెంకన్న, జినక జామూర్తి, ఎర్ర వెంకన్న, బాలకృష్ణ, మైసయ్య, ఉదయ్, రవి, చంద్రశేఖర్, ఉపేందర్ పాల్గొన్నారు.

కనుల పండువగా పంచామృత అభిషేకం

గూడూరు: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నారాయణస్వామి, సనాతన శివాలయంలో గురువారం తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ పూజారి వేణుగోపాలస్వామి ఉత్సవ విగ్రహానికి పంచామృత అభిషేకం నిర్వహించారు. మేరుగు నరేష్‌గౌడ్, కాపిడి శ్రీపాల్‌రెడ్డి, వేణుమాధవ్‌రెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు

త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ వేడుకలను గురువారం జిల్లావ్యాప్తంగా ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



మరిపెడలో..



బయ్యారంలో..



మహబూబాబాద్ రూరల్‌లో..



కొత్తగూడ: ఈద్గా వద్ద మాట్లాడుతున్న ఎస్సై నగేష్



గూడూరు పాకాలవాగు పక్కన ఈద్గాలో ..



తొర్రూరులో ..



గార్లలో నమాజ్ పఠిస్తున్న ముస్లిం సోదరులు



చిన్నగూడూరు: ఎమ్మెల్యే రెడ్యాను కలిసిన ముస్లింలు

తొలి ఏకాదశి వేడుకలు

కురవి: జలాలతో ప్రదక్షిణ చేస్తున్న అర్చకులు



తొలిఏకాదశి సందర్భంగా గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి పిల్లాపాపలు ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ రూరల్: శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో..



మరిపెడ: సాయిబాబా ఆలయంలో..



తొర్రూరులో..

పోక్సో కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని ఓ ప్రాంతానికి చెందిన మైనర్ బాలికను వేధింపులకు గురి చేస్తున్నాడనే ఫిర్యాదు మేరకు ఓ యువకుడిపై పోక్సో చట్టం కింద గురువారం కేసు నమోదు చేశారు. సదరు బాలికను కొంతకాలంగా యువకుడు వేధిస్తుండడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ చేసి అతడిపై కేసు నమోదు చేశారు.

గాయకుడు సాయిచంద్‌కు ఘన నివాళి



గార్ల: నివాళులర్పిస్తున్న నాయకులు



ఇనుగుర్తిలో..

గార్ల: ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్‌కు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం నాయకులు నివాళులర్పించారు. గంగావత్ లక్ష్మణ్‌నాయక్, రాధాకృష్ణ, అనంతరాములు, గణేష్, ఉత్తరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, బాబు, శివాజీ, కళ్యాణ్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. గార్లలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సాయిచంద్‌కు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు.

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సాయిచంద్ చిత్రపటం వద్ద కొవ్వొత్తులను వెలిగించి, పూలమాల వేసి సంతాపం తెలిపారు. సర్పంచ్ దార్ల రాంమూర్తి, బేతమళ్ల చంద్రయ్య, ఎంపీటీసీ పింగిలి రజిత, శ్రీనివాస్, దికొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భూమి దక్కే వరకు పోరాటం



మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు సుధాకర్‌రెడ్డి

కురవి: ఇంటి స్థలం లేని నిరుపేదలందరికీ భూమి దక్కే వరకు పోరాడతామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం శివారులోని తిర్మలాపురం జీపీ పరిధిలోని 188 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో సీపీఐ ఆధ్వర్యంలో పేదలు ఇళ్ల స్థలాల కోసం ఆక్రమించుకుని గుడిసెలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు డబుల్ బెడ్ ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసిందని తెలిపారు. గత తొమ్మిదిన్నర ఏళ్లుగా ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. కర్నం రాజన్న, పోగుల శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, సమ్మయ్య, కన్నె వెంకన్న, రాంమూర్తి, కొమురయ్య, రుక్మిణి పాల్గొన్నారు.

పాండవులకు జలాభిషేకం వరదపాశం



పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

గార్ల: గార్లలోని పాండవుల దేవాలయంలో గురువారం పాండవులకు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పాకాల ఏటి నుంచి జల బిందెలు తెచ్చి జలాభిషేకం, పాలాభిషేకం నిర్వహించి నైవేద్యంగా వరదపాశం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ పాల్గొనగా వేద పండితులు శ్రీరామశాస్త్రీ పాండవులకు జలాభిషేకం, పాలాభిషేకం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, రమేష్‌బాబు, వీరస్వామి, నారాయణ, వీరేశం, శ్రీనివాస్, రామకృష్ణ పాల్గొన్నారు.

బీరన్న బోనాల పండుగ



మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

కేసముద్రం: తొలిఏకాదశి పండుగ సందర్భంగా కేసముద్రంవిలేజ్, ఉప్పరపల్లి, అర్పనపల్లి గ్రామాల్లో గురువారం బీరన్న బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనాలతో కురుమ కులదైవం బీరన్న ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. తొలి ఏకాదశి సందర్భంగా మండల కేంద్రంతోపాటు, వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా.. మండలంలోని బేరువాడలో నిర్మించనున్న బీరన్న దేవాలయానికి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు రూ.1లక్ష విరాళాన్ని గురువారం కురుమ సంఘం పెద్దలకు అందజేశారు. ముదిగిరి సాంబయ్య, బాల కొమురయ్య పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి



మహాసభలో మాట్లాడుతున్న గోవర్ధన్

బయ్యారం: ఉపాధి అవకాశాలు కల్పించి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమ గోవర్ధన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బయ్యారంలోని తుడుం రామయ్యనగర్‌లో గురువారం నిర్వహించిన పీవైఎల్ జిల్లా మహాసభలో ఆయన మాట్లాడారు. యువత శక్తిసామర్థ్యాలను పాలకులు వినియోగించుకుంటే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఉన్నత చదువులు చదివి ఉపాధి అవకాశాలు లేక యువత చెడువ్యసనాలతో భవిష్యత్‌ను నాశనం చే సుకుంటున్నారన్నారు. యువత బలహీనతను ఆసరా చేసుకుంటున్న రాజకీయనాయకులు తమ అవసరాల కోసం యువతను బానిసలుగా మారుస్తున్నారని తెలిపారు. మహాసభకు ముందు బయ్యారంలో ప్రదర్శన నిర్వహించారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, పీవైఎల్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సక్రు, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు పాపయ్య, గణేష్, దేవేందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కేటీఆర్ సారూ.. పట్టాలిప్పించండి



గూడూరు: లైన్‌తండా వద్ద తమ పాతపట్టాపాస్ పుస్తకాలు చూపుతున్న రైతులు

గూడూరు: సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలిస్తామంటున్న మంత్రి కేటీఆర్ సారూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో పట్టాలు కల్గిన మాకు పట్టాలిప్పించండని సాగు భూముల వద్ద గిరిజన రైతులు కోరుతున్నారు. మండలంలోని లైన్‌తండాలో గురువారం రైతులు బానోతు బస్సీ, ధారావత్ కిషన్, మంగీలాల్ పలువురు రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సీతానగరం శివారు సర్వే నంబర్ 1/యూ/5 గల పట్టా భూమిని 17 మంది గిరిజన రైతులు 1961–62 సంవత్సరంలో ఖాజా అబ్దుల్ వహీద్ తండ్రి అబ్దుల్ అజీజు వద్ద 277ఎకరాలు ఖరీదు చేసి, వారసత్వంగా 100కు పైగా రైతులు సాగు చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేరుపై ఉన్న తమ పట్టాదారు పాసు పుస్తకాలపై పేరు మార్చి రైతు బంధు ఇప్పించాలని కోరుతున్నారు.

హాస్టల్‌లో విద్యార్థులు ఉన్నట్టా.. లేనట్టా..?



హాస్టల్‌లో ఉన్న ముగ్గురు విద్యార్థులు, వాచ్‌మెన్

దంతాలపల్లి: మండలంలోని పెద్దముప్పారంలో గత కొన్ని సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్న ఎస్సీ బాలుర వసతి గృహం గురువారం విద్యార్థులు లేక నిర్మానుష్యంగా కనబడింది. వివరాలు ఆరాతీయగా.. 100 మంది విద్యార్థులు వసతి గృహంలో ఉంటూ చదువుకుంటున్నారని, వేసవిసెలవులు కావటంతో ఇప్పటి వరకు 40 మంది మాత్రమే వచ్చారని సమాచారం. కానీ, వసతి గృహంలో మాత్రం ముగ్గురు విద్యార్థులే ఉండటం గమనార్హం. ఇదిలా ఉండగా.. హాస్టల్‌లో ఉన్న విద్యార్థుల కోసం వంటచేయకపోవడం, వంటగది కూడా తాళం వేసి ఉండడంపై వాచ్‌మెన్‌ను అడగ్గా.. వంటచేసే ఇద్దరూ ముస్లింలనీ గురువారం బక్రీద్ కావడంతో వారు రాలేదని చెప్పడం కొసమెరుపు.

సంక్షిప్త సమాచారం..

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

తొర్రూరు రూరల్: గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని సర్పంచ్ సట్ల నాగలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని చెర్లపాలెంలో రూ.90 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. అడిషనల్ డీఆర్‌డీఓ వెంకట్, ఎంపీటీసీ ధర్మరాపు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

తండాలకు తాగునీటి వసతి

డోర్నకల్: గ్రామపంచాయతీ పరిధిలోని తండాలన్నింటికీ మెరుగైన నీటి వసతి కల్పించేందుకు కృషి చేస్తున్నామని హూన్యాతండా సర్పంచ్ గుగులోత్ దేవిశంకర్‌నాయక్ తెలిపారు. బోడహట్యాతండాలో రూ.5లక్షల సీడీఎఫ్ నిధులతో ఏర్పాటు చేయనున్న తాగునీటి బావి, విద్యుత్ మోటార్, పైప్‌లైన్ ఏర్పాటు పనులకు గురువారం సర్పంచ్ శంకుస్థాపన చేశారు. ఎంపీటీసీ సభ్యులు భూక్యా శ్రీనివాస్, ఉపసర్పంచ్ రమేష్, చేరెడ్డి భిక్షంరెడ్డి పాల్గొన్నారు.

వీరన్న సన్నిధిలో సీఐ పూజలు

కురవి: కురవి ఎస్సైగా విధులు నిర్వహిస్తు సీఐగా పదోన్నతి సాధించిన బి.రాము గురువారం భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందచేసి ఆశీర్వదించారు .

చెక్కు అందజేత



కురవి: మండలంలోని సూదనపల్లి శివారు బీబీనాయక్ తండాకు చెందిన భూక్య ప్రవీణ్ కుటుంబానికి రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్ గురువారం మానుకోటలోని ఆమె స్వగృహంలో రూ.2.50లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందచేశారు. బీబీనాయక్ తండా సర్పంచ్ బోడ శ్రీను, జెడ్పీటీసీ సభ్యుడు బండి వెంకటరెడ్డి, వార్డు సభ్యుడు భూక్య సురేష్, మన్యూ, వీరన్న పాల్గొన్నారు.

సీఐలకు సన్మానం



డోర్నకల్: ఇటీవల బదిలీపై వచ్చిన సీఐ ఉపేందర్ రావుతో పాటు సీఐగా పదోన్నతి పొందిన రవికుమార్‌ను గొల్లచర్లకు చెందిన ముస్లింలు గురువారం సన్మానించారు. గొల్లచర్లకు చెందిన ఎండీ జానిమియా, రంజాన్, ముస్తఫా, నౌలత్ తదితరులు సీఐలను మార్యదపూర్తకంగా కలుసుకుని శాలువాలతో సన్మానించగా సీఐలు ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

లబ్ధిదారులను తరలించాలి



బయ్యారం: జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించనున్న పోడుపట్టాల పంపిణీ కార్యక్రమానికి లబ్ధిదారులను తరలించాలని జెడ్పీ చైర్‌పర్సన్ బిందు అన్నారు. బయ్యారంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ముందస్తు సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ, తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ చలపతిరావు, సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పరామర్శ

కేసముద్రం: మండల కేంద్రానికి చెందిన రావుల సత్యనారాయణ బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందగా.. గురువారం కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంబటి మహేందర్‌రెడ్డి, అల్లం నాగేశ్వర్‌రావు, బండారు వెంకన్న ఉన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

మరిపెడ రూరల్: మరిపెడ మండలం లచ్చతండా గ్రామ పంచాయతీ పరిధిలోని అమిర్యాతండాకు చెందిన గుగులోతు వీరన్న, నాగమణి దంపతుల కుమారుడు గుగులోతు శేఖర్ బుధవారం ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గుడిపూడి నవీన్, వెంకన్న, బిక్కునాయక్ ఉన్నారు.

నేడు 'ఖందిల్' ఉత్సవం

మహబూబాబాద్ రూరల్: సంప్రదాయం ప్రకారం బక్రీద్ పండుగ తెల్లవారురోజున రాత్రి జరిగే ఖందిల్ ఊరేగింపు ఉత్సవానికి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఖందిల్‌ను సిద్ధం చేశారు. ఆనవాయితీ ప్రకారం రెవెన్యూ అధికారులు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి సందల్(గంధం)ను తీసుకెళ్లే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

ఫిర్యాదు

కేసముద్రం: మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయ భూమిని, ధన్నసరి శివారు తండాకు చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారని అయ్యప్ప అన్నదాన సేవా సొసైటీ ప్రధాన కార్యదర్శి పోలెపల్లి యాకుబ్‌రెడ్డి గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

రూ.2కోట్ల నిధులు విడుదల చేయాలి

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22, 36, 23, 25, 26, 21 వార్డుల అభివృద్ధిలోకి మంత్రి కేటీఆర్ 2018లో ఇచ్చిన జీఓ నంబర్ 367 ప్రకారం రూ.2కోట్ల నిధులు విడుదల చేయాలని, నేడు కేటీఆర్ మానుకోట పర్యాటన సందర్భంగా విడుదల చేస్తారని ఆశిస్తున్నామని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారధిరెడ్డి, 36వ వార్డు కౌన్సిలర్ నీరజారెడ్డి ధర్మన్న గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

నెల్లికుదురు: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి గురువారం మృతి చెందాడు. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ మండలం ఇస్లావత్ (ఎస్) తండాకు చెందిన ఇస్లావత్ బిచ్చానాయక్ (40) నెల్లికుదురు మండల కేంద్రంలో సొంత పనుల నిమిత్తం ఈ నెల 23న తన మోటార్‌సైకిల్‌పై వెళ్లి వస్తున్న క్రమంలో కాడెద్దును ఢీకొని వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..



దొరవారి తిమ్మాపురంలో మాట్లాడుతున్న మురళీనాయక్

గూడూరు: రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని మట్టెవాడ శివారు దట్టమైన అడవిలోని దొరవారి తిమ్మాపురం గ్రామాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆదివాసులు తమ బాధను చెప్పుకున్నారు. వర్షాకాలం 3 నెలలు తమ బాధ వర్ణనాతీమని, తమను పట్టించుకునే వారుండరని, సరిపోను వస్తువులన్నీ ఇపుడిపుడే కొనుగోలు చేసుకొని వస్తున్నామని తెలిపారు. దీంతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే దొరవారితిమ్మాపురం గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అర్రెం వీరస్వామి, చిట్టి వెంకన్నయాదవ్, గోపగాని మహేందర్‌గౌడ్, శివ పాల్గొన్నారు.

ఇమామ్ షావలి దర్గా ముస్తాబు



సయ్యద్ ఇమామ్ షావలి సమాధి

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లిలోని హజరత్ సయ్యద్ ఇమామ్ షావలి దర్గాలో జూలై 1వ తేదీ శనివారం ఉర్సు ఉత్సవం నిర్వహిస్తున్నామని దర్గా ముతవల్లి షేక్ అన్వర్ తాజి నిజామి గురువారం తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి దర్గా పీఠాధిపతి ఇంటి నుంచి సందల్ (గంధం) మానుకోట తహసీల్దార్ కార్యాలయానికి తీసుకువెళ్తారని చెప్పారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనల అనంతరం రాత్రి 9 గంటలకు తహసీల్దార్ గంధం ఊరేగింపు ప్రారంభిస్తారని తెలిపారు.